జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 16 ఏప్రిల్ 2026 పేజీలు : 14




2 లో..

## సాగర్ జర్నలిస్టులకు త్వరలో అక్రిడిటేషన్ కార్డులు

### ప్రభుత్వ జూనియర్ కళాశాలల ద్వారా

# ఉత్తమ ఫలితాల సాధనకు ప్రిన్సిపల్స్ కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ప్రభుత్వ జూనియర్ కళాశాలల ద్వారా ఉత్తమ ఫలితాల సాధనకు ప్రిన్సిపల్స్ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. గురువారం ఆయన ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాల పై విశ్లేషణ తో పాటు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేపట్టిన పనుల పురోగతి పై జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ తో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు.



2 లో..

## ఎంపీ వేం నరేందర్రెడ్డికి శుభాకాంక్షలు...

### రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం సందర్భంగా జక్కలి ఐలయ్య యాదవ్



**సంస్థాన్ నారాయణపురం,**

ఏప్రిల్ 16, ( ప్రజాజ్యోతి ) : రాజ్యసభ సభ్యునిగా వేం నరేందర్ రెడ్డి ఢిల్లీలో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జక్కలి ఐలయ్య యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. పార్లమెంట్ ఆవరణలో ఐలయ్య యాదవ్ శాలువాతో సన్మానం చేసి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఆలేరు ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి )**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం రాఘవపురం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను గ్రామ సర్పంచ్ పరిధి మమత సంతోష్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మ్యాచర వచ్చే విధంగా ధాన్యం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్, మాజీ ఎంపీటీసీ ప్రశాంత్, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, మాజీ సర్పంచ్ బక్క రాంప్రసాద్ వార్డు సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు



# ప్రజల సమస్యలే ప్రభుత్వానికి అజెండా

2 లో..

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి
- ఎమ్మెల్యే కుంభం ప్యాడీ క్లీనర్ యంత్రాలు పంపిణీ
- షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ



## నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ భవనాల పరిశీలన

**కోదాడ టౌన్,ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):**

కోదాడ,జిల్లాలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ భవనాలను జిల్లా కలెక్టర్ గురువారం పరిశీలించారు. మునగాల మండలం ఆకుపాముల గ్రామంలో 10




కోట్ల వ్యయంతో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ వారి సౌజన్యంతో నిర్మిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ భవనాన్ని పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. తదుపరి కోదాడలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ రోడ్లు, భవనాల అతిథి గృహాన్ని పరిశీలించి నాణ్యత, నూతన టెక్నాలజీతో నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారులను కలెక్టర్ ఆదేశించారు.

# సాగర్ జర్నలిస్టులకు త్వరలో అక్రిడిటేషన్ కార్డులు

**మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాసరెడ్డి హామీ**

**హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,స్థానిక విలేకరులు**

**నాగార్జునసాగర్ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి**

అంతర్జాతీయ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ జర్నలిస్టులకు రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాసరెడ్డి తీపి కబురు అందించారు.గురువారం హైదరాబాద్‌లో జరిగిన టియుడబ్ల్యూజే ఐజేయు ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యూనియన్ తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి నల్గొండ జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి,కార్యదర్శి కలిమెల నాగయ్య చైర్మన్‌ను కలిసి నాగార్జునసాగర్ విలేకరుల సమస్యలను వివరించారు.సాగర్ కేంద్రంగా పనిచేస్తున్న వివిధ పత్రికల విలేకరులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.వినతిపై సానుకూలంగా స్పందించిన శ్రీనివాసరెడ్డి నాగార్జునసాగర్ విలేకరులకు అక్రిడిటేషన్ సదుపాయం కల్పించే విషయంలో ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉంది.రాబోయే ఎగ్జిక్యూటివ్ సమావేశాల నాటికి నూటికి నూరు శాతం అర్హులైన విలేకరులందరికీ కార్డులు అందేలా కృషి చేస్తామని హామీ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు,అంతర్జాతీయ గుర్తింపు ఉన్న నాగార్జునసాగర్ వంటి ప్రాంతంలో మీడియాకు అక్రిడిటేషన్ లభించడం వల్ల స్థానిక జర్నలిస్టులకు వృత్తిపరమైన గుర్తింపు లభిస్తుంది పర్యాటక అభివృద్ధి వార్తలకు మరింత ప్రాధాన్యత లభిస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు,ప్రభుత్వం మరియు మీడియా అకాడమీ తీసుకుంటున్న ఈ నిర్ణయం పట్ల నల్గొండ జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దాసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,స్థానిక విలేకరులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజల సమస్యలే ప్రభుత్వానికి అజెండా

**- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**- ఎమ్మెల్యే కుంభం ప్యాడీ క్లీనర్ యంత్రాలు పంపిణీ**

**- షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ**

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి)**

ప్రజా పాలన--ప్రగతి కార్యక్రమంలో భాగంగా మండలంలోని బాలాజీ గార్డెన్స్‌లో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యలే ప్రభుత్వానికి ప్రధాన అజెండా అని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.విద్య, వైద్య, ఆరోగ్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన తెలిపారు. రేషన్ కార్డులను త్వరితగతిన అందించడంతో పాటు సాగునీరు, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రభుత్వ పథకాల అమలు సమర్థవంతంగా జరగాలంటే ప్రజల భాగస్వామ్యం అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్యాడీ క్లీనర్ యంత్రాలు పంపిణీ చేయడంతో పాటు షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాలల ద్వారా ఉత్తమ ఫలితాల సాధనకు ప్రిన్సిపల్స్ కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ప్రభుత్వ జూనియర్ కళాశాలల ద్వారా ఉత్తమ ఫలితాల సాధనకు ప్రిన్సిపల్స్ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. గురువారం ఆయన ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాల పై విశ్లేషణ తో పాటు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేపట్టిన పనుల పురోగతి పై జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ తో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఇటీవల విడుదలైన వారు తిరిగి సప్లమెంటరీ ద్వారా పాస్ అయ్యేందుకు అవసరమైన మెటీరియల్ అందించాలని, పరీక్షల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ఇందుకు షెడ్యూల్ ను రూపొందించాలని, ఏ సబ్జెక్టులో ఎక్కువమంది ఫెయిలయ్యారో గుర్తించి సబ్జెక్టుల వారిగా సంబంధిత లెక్చరర్స్ తో తరగతులు నిర్వహించేలా కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని ఆదేశించారు. ప్రిన్సిపల్స్ తో పాటు, లెక్చరర్ లందరూ ఇంటర్మీడియట్ పరీక్షలను సీరియస్ గా తీసుకోవాలని, బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, అన్ని కళాశాలల్లో రెమిడీయల్ తరగతులు నిర్వహించాలని, తరగతుల వారిగా, సబ్జెక్టు వారి గా విశ్లేషణ చేయాలని, తప్పనిసరిగా పాస్ అవుతామనే భరోసాను విద్యార్థులలో కల్పించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎఫ్ ఆర్ ఎస్ ను ఆక్టివేట్ చేయాలని, వచ్చే విద్యా సంవత్సరం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు చేరే విధంగా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని, పదవ తరగతి చదివిన విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, ప్రత్యేకించి కళాశాల వారిగా కార్యాచరణ ప్రణాళిక



ఇంటర్ పరీక్ష ఫలితాలలో కొన్ని ప్రభుత్వ కళాశాలల్లో ఫలితాలు బాగున్నాయని, మరికొన్ని కళాశాలల్లో తక్కువగా ఉన్నాయని, అలా కాకుండా జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మంచి ఫలితాలు వచ్చేలా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నదని, అందులో భాగంగానే వచ్చేవిద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు సైతం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయనున్న దృష్ట్యా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో వచ్చే విద్యా సంవత్సరానికి ఎక్కువ మొత్తంలో ప్రవేశాలు జరిగేలా చూడాలన్నారు. ఈ సంవత్సరం ఫలితాలు తక్కువగా వచ్చిన కళాశాలల్లో ప్రత్యేకించి ఫెయిల్ అయిన విద్యార్థులపై విశ్లేషణ నిర్వహించి ఈనెల 17 నుండే రెమిడీయల్ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. సబ్జెక్టులు తప్పిపోయిన విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలకు హాజరయ్యేందుకు తక్షణమే ఫీజు చెల్లించేలా తల్లిదండ్రులకు సమాచారం అందించాలని, ఈ విషయమై ఈ నెల 17న విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలని చెప్పారు.జిల్లాలో పదవ తరగతి తో ఏ విద్యార్థి ఆగిపోకుండా ఇంటర్లో ప్రవేశం పొందేలా అందరూ పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎక్కడైనా విద్యార్థులు ఫెయిల్ అయినచోట అందుకు గల కారణాలను విశ్లేషించాలని, సిద్ధం చేసి ప్రచారం నిర్వహించాలని చెప్పారు. ఆయా కళాశాలల్లో చేపట్టిన పనులు, వాటి నిర్వహణ, శానిటేషన్, డ్రింకింగ్ వాటర్, ఫర్నిచర్ తదితర పనులపై ఆయన కళాశాల వారీగా సమీక్ష నిర్వహించారు. పనులు పూర్తయిన చోట యుటిలైజేషన్ సర్టిఫికెట్లను తక్షణమే ఇవ్వాలని, తాగునీరు, శానిటేషన్, ఫర్నిచర్ తదితర పనులన్నీ 15 రోజుల్లో పూర్తి అయ్యేలా చూడాలని, మధ్యాహ్న భోజనం వండేందుకు ముందే కిచెన్ చూసుకోవాలని ఆదేశించారు. కాగా ఈ సంవత్సరం విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాలలో నల్గొండ జిల్లా ఇంటర్ మొదటి సంవత్సరం 62.81 శాతం సాధించి రాష్ట్రంలో 14వ స్థానంలో నిలువగా, రెండవ సంవత్సరం ఫలితాలలో 73.69 శాతాన్ని సాధించి 12వ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా నల్గొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో 1000 మార్కులకు గాను, 974 మార్కులు సాధించిన ఎన్. రిషితను, అలాగే ఇంటర్ మొదటి సంవత్సరంలో 500 మార్కులకు గాను 481 మార్కులు సాధించిన ఎస్. చందనను, 438 మార్కులు సాధించిన తుబా ఫర్వీన్ లను జిల్లా కలెక్టర్ శాలువా, పూల బొకేతో సన్మానించారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి ఉన్నారు.



# సామాజిక అభివృద్ధి పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం: మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు





భువనగిరి,రూరల్ ఏప్రిల్ 16, (ప్రజాజ్యోతి )పార్టీలకు అతీతంగా ప్రభుత్వాలు అందించే,పథకాలు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్,రెడ్డి సహాకారంతో అర్హులైన ప్రతి పేదవారికి అందజేస్తామని భువనగిరి మార్కెట్,కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖా బాబురావు అన్నారు.గురువారం మండల,కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన,ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన మండల సభలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ. భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తన నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీలకు,అతీతంగా అర్హులైన ప్రతి పేదవానికి ప్రభుత్వాలు అందించే పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నామని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం గ్రామీణ ప్రాం తాల్లోని,పేదల సంక్షేమం, సమగ్ర అబివృదే లక్ష్యంగా పనిచేస్తూ ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి ముందు కెళ్తు న్నారని,రానున్న రోజులో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేంచేందుకు ప్రజా, ప్రభుత్వం కృషి చేస్తుం దన్నారు.సర్పంచులు గ్రామాల్లోని సమస్యలు ఎమ్మెల్యే,దృష్టికి తీసుకెళ్లే ప్రతి సమస్య స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వ సహాకారంతో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరిస్తున్నారని.ఈ కార్యక్రమంలో భువనగిరి డీఎస్పీ,రవీందర్,తహాశీల్దార్ జగన్ మోహన్ ప్రసాద్ ఎంపిడిఓ శ్రీనివాస్,ఎంపిఓ దినాకర్,ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# అభిడ్ నగర్‌లో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

గ్రామ సర్పంచ్ అమరావతి రామచంద్రారెడ్డి



**ఆలేరు ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని అభిద్ నగర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆలేరు ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ శ్రీమతి నాయిని అమరావతి రాంచేంద్ర రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండల ఎమ్మార్వో రాజేందర్, ఆర్ ఐ రామారావు ముఖ్య అతిథిగా హాజరై రైతులు ప్రభుత్వ విధానాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అమరావతి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నూతనంగా గ్రామపంచాయతీగా ఏర్పడ్డ వెంటనే గ్రామానికి కొనుగోలు కేంద్రం మంజూరు చేసినందుకు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు సహకార కో-ఆపరేటివ్ బ్యాంక్ వెంకటరెడ్డి,ఉపసర్పంచ్ సాయిరెడ్డి కృష్ణారెడ్డి , వార్డు సభ్యులు సంగు రవీందర్ రెడ్డి, సంగు మంజుల శ్రీనివాస్ రెడ్డి, యెగామటి నర్సిరెడ్డి , నాయిని జానమ్మ, సామ అజంతా రవీందర్ రెడ్డి , అమ్మనబోలు సర్పంచ్ మామిడి నర్సమ్మ మల్లయ్య, ఉప్పసర్పంచ్ కోలా కృష్ణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అతివేగం వద్దు-అప్రమత్తతే ముద్దు

సాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శీను నాయక్




**-నాగార్జున సాగర్ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి**

రోడ్డు నిబంధనలు కేవలం జరిమానాల కోసం కాదని,అవి ప్రతి ఒక్కరి ప్రాణాలకు రక్షణ కవచాలని సాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శీను నాయక్ అన్నారు.తెలంగాణ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా గురువారం పైలాన్ కాలనీలో ఆటో డ్రైవర్ల కోసం ప్రత్యేకంగా అరైవ్ అలైవ్ అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలపై విస్తృత అవగాహన కల్పించారు,అనంతరం సిఐ శీను నాయక్ మాట్లాడుతూ ప్రతి ఆటో డ్రైవర్ తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్‌ను కలిగి ఉండాలి.వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్ పత్రాలు సక్రమంగా ఉండాలి.విధి నిర్వహణలో డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలి.ఇది బాధ్యతాయు తమైన డ్రైవింగ్‌కు నిదర్శనం.స్కూల్ పిల్లలను తీసుకెళ్లే సమయంలో ఆటో డ్రైవర్లు అత్యంత జాగ్రత్తగా ఉండాలి. పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకుని వారి ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని హెచ్చరించారు.ఆటోలో ప్రయాణికులను సామర్థ్యానికి మించి ఎక్కించుకోవడం చట్టరీత్యా నేరమని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ సందర్భంగా నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. ప్రమాదాలు జరిగినప్పుడు కుటుంబాలు రోడ్డున పడతాయని,కాబట్టి ప్రతి డ్రైవర్ స్వీయ నియంత్రణతో వాహనాలను నడపాలని ఆయన సూచించారు.

# 31వ వార్డులోని పహాడి నగర్ మరియు బంజా రాహిల్స్ ప్రజల నీటి సమస్య వెంటనే పరిష్కరించాలి



**బీబీనగర్ ఎయిమ్స్ కు అక్రమంగా వెళుతున్న నీటిని ఆపాలి**

**31, వ వార్డు కౌన్సిలర్ సుమయ్య తబస్సుం శఫీఖ్ అహ్మద్**

**భువనగిరి,ఏప్రిల్ 16**

(ప్రజాజ్యోతి)భువనగిరి మున్సిపల్ కమిషనర్ కొండల్ రావు,చైర్మన్ తంగెళ్ళపల్లి, శ్రీవాణికి,వార్డు సభ్యులతో కలిసి వినతి పత్రం అందజేసిన,31,వ వార్డు కౌన్సిలర్ సుమయ్య తబస్సుం,ఈ సందర్బంగా వారు మాట్లాడుతు భువనగిరి పట్టణానికి,సైనిక్ పూరి ద్వారా వచ్చే,మంచి నీరు పైపులైన్ సుమారు (5)ప్రాంతాలలో అనగా (1),అవుశాపూర్ (2) ఏయిమ్స్ ఆసుపత్రి ముందర,(3) పగిడిపల్లి, (4) టోల్ ప్లాజ గేట్ వద్ద, (5) అనంతారం,వద్ద పైపులైన్ లీకేజి అయి నీరు వృధాగా పోవుచున్న వాటికి లీకేజిలు చేయించి,కరీంగూడ వద్ద ట్యాంక్ ఓవర్ ఫ్లో అవ్వడం వల్ల సుమారు,10 నుండి
12 గంటల,నీరు వృధాగా పోవడం,అర్ అండ్ బి ట్యాంకు వద్ద వాల్వ్ చెడి డిపోవడం,తాతా నగర్ ట్యాంక్ వద్ద వాల్వ్ చెడి పోవడం వల్ల నీరు సరిగా అందకపోవడం వలన, మార్గ మధ్యలో పురపాలక సంఘం వారు ఏర్పాటు చేసుకున్న పైపులైన్ ద్వారా అనధికారికంగా అక్రమంగ ఏయిమ్స్ ఆసుపత్రి వారు నీరు,వాడుకోవడం వల్ల భువనగిరి పట్టణ ప్రజలకు ముఖ్యంగా,మా 31వ వార్డు ప్రజలకు ఇందువల్ల నీరు సరఫరా,కాక మా 31వ వార్డు మరియు,పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవు తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.కావున నేడు మేము సైనిక్పురి పైపులైన్ వెంట క్షేత్రస్థాయిలో పర్యటించగా పై తెలిపిన సమస్యలను గుర్తించినందున,సదరు ఓవర్-ఫ్లో అగుచున్న వాటర్ ట్యాంకు వద్ద తగిన చర్యలు తీసుకోని నీటిని సంరక్షించి లీకేజిలను,మరియు వాల్వ్ వద్ద,రిపేర్లు చేయించుటకు మరియు,అనధికారికంగా సరఫరా,కాబడుచున్న నీటిని తక్షణమే నిలిపివేయుటకు తగిన సత్వర చర్యలు తీసుకొని వేసవి కాలంలో ఇబ్బంది,లేకుండా నీటి సరఫరా చేయాలనీ డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో అనూష,జ్యోతి వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉదయం పూట కూలీలు త్వరగా రావాలి .. జిల్లా డిఆర్డిఓ నాగిరెడ్డి

ఆలేరు ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి )

ఉపాధి కూలీలు ఉదయం పూట త్వరగా వచ్చి పని చేసుకుని మధ్యాహ్నం ఎండ తగలకుండా వెళ్లిపోవాలని జిల్లా డిఆర్డిఓ నాగిరెడ్డి అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సారాజిపేట గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పని ప్రదేశం పరిశీలించి ఈ సందర్భంగా మాట్లాడుతూ కూలీలకు మరియు అటెండెన్స్ ఇబ్బందులు కాకుండా సూచనలు చేశారు. రోజువారి వేతనం 307 రూపాయలు వచ్చే విధంగా కొలతల ప్రకారం పనిచేయాలని అన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున పని త్వరగా ముగించుకొని వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రామచంద్రయ్య చారి, ఫీల్డ్ అసిస్టెంట్ కూరాకుల రేణుక, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు



# కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కొనుగోలు పారదర్శకంగా జరగాలి -ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

నాంపల్లి, ఏప్రిల్,16(ప్రజా జ్యోతి):వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కొనుగోలు పారదర్శకంగా, సక్రమంగా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం అనుకున్నట్లు చాలా మండలాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదు. అదేవిధంగా ప్రారంభమైన కొనుగోలు కేంద్రాల్లో క్రయవిక్రయాలు ఇంతవరకు జరగలేదు. జరిగినటువంటి కొనుగోలు కేంద్రాలలో అనేక సమస్యలు ఎదురవుతున్నట్లు ముఖ్యంగా సాగునీరు, తేమ పేరుతో మిల్లర్లులందరూ సిండికేట్ అయి రైతుల దగ్గర నుంచి రెండు నుంచి మూడు కిలోలు వడ్ల తూకం కటింగ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. లోడైన లారీలు మిల్లర్ల వద్ద అన్లోడ్ కాకుండా పడి కాపులు కాస్తున్నాయి. అధికారులు అప్రమత్తమై రైతులు ఇబ్బంది పడకుండా రైతులను నిట్ట నిలువునా ముంచే వ్యాపారస్తుల సిండికేట్ ను నివారించే విధంగా అధికారులు ప్రయత్నం చేయాలి. ముఖ్యంగా ఇంతకుముందు అవినీతికి పాల్పడ్డ కొనుగోలు కేంద్రాలు ఉన్నాయి. అలాంటి కేంద్రాలకు ఇప్పుడు అవకాశం ఇవ్వొద్దు. రైతాంగం పూర్తి సంక్షేమంలో కూరుకుపోయింది. రైతులు ఆరు కాలం కష్టపడి ధాన్యం పండిస్తే, ధాన్యం కొనుగోలు చేసుకునే దగ్గర రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం తేమ శాతాన్ని, ధాన్యం తాలు ఉన్నాయని రైతుల ధాన్యం కొరివిలు పెడుతున్నారు. అందుకు ప్రభుత్వం, అధికారులు రైతులను ఇబ్బంది పెట్టకుండా దాన్యం శరవేగంగా కొనుగోలు చేయాలని సూచించారు. ప్రభుత్వం ఎన్నికల



మేనిఫెస్టోలో పొందుపరిచిన రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చింది. కానీ అది క్షేత్ర స్థాయిలో జరగలేదు. అసంపూర్తిగానే మిగిలింది. రైతుకు ఎకరానికి రైతు భరోసా కింద రూ.6000 రైతుల ఎకౌంట్లో జమ చేసింది. కానీ అలా వేయడం వలన రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. రైతు భరోసా, రైతు బీమా, రైతు బంధు సక్రమంగా అమలు చేయడం ప్రభుత్వ మీద ఉందన్నారు. మునుగోడు నియోజకవర్గంలో మిషన్ భగీరథ నీళ్లు సక్రమంగా రావడం లేదు. ఏ గ్రామంలో అయితే నీళ్ళు రావడం లేదో ఆ గ్రామాలలో ప్రతిరోజు పర్యవేక్షణ చూడాలన్నారు. రైతులు విద్యుత్ కోసం డీడీలు కట్టుకున్న రైతులకు డీడీలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి నేతల రాజు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు జనం పాట జగన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ, మండల కార్యవర్గ సభ్యులు ఊరుపాక వెంకటయ్య, దండిగ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని దళారులకు అమ్మకూడదు ..జిల్లా డిఆర్డిఓ నాగిరెడ్డి

**ఆలేరు ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి)**



ఆరుకాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోకూడదని జిల్లా డిఆర్డిఓ నాగిరెడ్డి అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని షారాజీపేట గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు సెంటర్ దగ్గర మంచినీళ్లు రైతులకు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. గన్ని బ్యాగుల కొరత ఉండకూడదన్నారు. ధాన్యం ఆరబెట్టి కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంతి మధు, ఏఎంసీ డైరెక్టర్ కిష్టయ్య , ఏపీఎం సత్యనారాయణ, సీసీ సరస్వతి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, టెక్నికల్ అసిస్టెంట్ చారి,మహిళా సంఘం మండల అధ్యక్షురాలు మమత, ఉప సర్పంచ్ శ్రీధర్, వార్డు సభ్యులు నాగరాజు, శ్రీను, నరేష్, బాలరాజు, సీసీ ఆనంద్, ఏఈఓ భార్గవి, గ్రామ శాఖ అధ్యక్షులు చిల్కు నాగరాజు, రమ, లలిత శ్రీశైలం, రామ్ నర్సయ్య, అంజయ్య, సరిత, భాగ్య, సాఫియా, రాణి ,శైలజ తదితరులు పాల్గొన్నారు

# క్రీడలు సోదర భావాన్ని పెంపొందిస్తాయి

## – సర్పంచ్ పద్మం సత్యనారాయణ

**దామరచర్ల, ఏప్రిల్ 16,( ప్రజాజ్యోతి ):**

క్రీడలు సోదర భావాన్ని, ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని ఇర్కి గూడెం సర్పంచ్ పద్మం సత్యనారాయణ అన్నారు. గురువారం ఎన్ జె సి ఎం యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగార యాజమాన్యం సహకారంతో నిర్వహిస్తున్న ఈ క్రీడల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 20 వేల నగదు, కప్పు, ద్వితీయ బహుమతి 10 వేల నగదు, కప్పు అందించడం జరుగుతుందని టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ ప్రతినిధులు, యూత్ ఆర్గనైజర్స్ జి.రాజు, కే మరియదాసు, జి.సత్యం, జి.సురేందర్,కే. ఆనంద్, జి సైదులు,కే నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



# తాగునీరు, విద్యుత్ సమస్య లేకుండా కృషి చేయాలి -ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

నాంపల్లి, ఏప్రిల్,16(ప్రజా జ్యోతి):ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల సభ ఎంపీడీవో రామకృష్ణ శర్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అధికారికంగా హాజరైన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకు బొకే అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు.



అనంతరం మండల సభనుద్దేశించి ఆయన మాట్లాడారు. రోడ్డుపై వాహనదారులు వెళ్లేటప్పుడు హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని సూచించారు. పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ మరింత చేపట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో భాగంగా ప్రభుత్వం త్వరలో రైతు బీమా పథకం మాదిరిగా ఇందిరమ్మ బీమా త్వరలో అమలుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలలో ఎవరైనా కొత్త పెన్షన్ దారులు ఉంటే దరఖాస్తులు చేసుకోవాలన్నారు. సాదాబైనమా భూమి పట్టా రైతులకు పట్టా చేసే విధంగా ప్రభుత్వం అఫిడవిట్ ఎత్తివేయడం జరిగింది. రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా మండల తహసీల్దార్లు ఎలాంటి కొరివిలు పెట్టకుండా రైతులకు భూములను పట్టా చేయాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల విషయంలో అధికారులందరూ సమన్వయంగా పనిచేయాలని అన్నారు. వేసవికాలం దృష్ట్యా మిషన్ భగీరథ నీళ్లు, నిరంతర విద్యుత్ సరఫరా అయ్యేలా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. పారిశుధ్రం పనులు, పరిశుభ్రత ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యల కోసం నిరంతరం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ గూగులోత్ దేవా సింగ్, మండల ప్రత్యేక అధికారి దేవరాజ్, మండల విద్యాశాఖాధికారి మల్లికార్జునరావు, ఎస్సై లింగారెడ్డి, అన్ని విభాగాల ప్రభుత్వ యంత్రాంగ అధికారులు, 32 గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు, వ్యవసాయ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, విద్యాధికారులు, పంచాయతీరాజ్ ఏఈలు, పోలీస్ సిబ్బంది, మిషన్ భగీరథ అధికారులు, తదితరులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయం చేశారు.

# బుద్ధుడితో నా ప్రయాణం నాటకం విజయవంతం చేయండి

హాలియా,ఏప్రిల్16(ప్రజా జ్యోతి)

ఈనెల 24 న హాలియా పట్టణంలోని హాలియా పబ్లిక్ స్కూల్లో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారిచే ప్రదర్శింప బడుతున్న నాటకాన్ని సమీప గ్రామల ప్రజలంతా నాటకాన్ని చూసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనవిజ్ఞాన వేదిక జాతీయ కన్వీనర్ డాక్టర్ మువ్వ రామారావు అన్నారు.గురువారం హాలియా పబ్లిక్ స్కూల్ లో గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బుద్ధుని బోధనలు మానవాళికి దోహదపడతాయని నాటకంలో అనేక సన్నివేశాలు ఆకట్టుకుంటాయని తెలిపారు. విద్యార్థులు మహిళా సంఘాలు ప్రజాసంఘాలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని నాటకాన్ని వీక్షించాలని కోరారు. కార్యక్రమంలో కవి రచయిత కస్తూరి ప్రభాకర్,కన్వీనర్లు కందుకూరి సుదర్శన్,కంచి శ్రీనివాస్,గార్లపాటి ప్రసాద్, ఎక్కలూరి శ్రీనివాస్ రెడ్డి,ఆకారపు నరేష్,వర్ర వెంకట్ రెడ్డి,ఆడేపు నాగార్జున,నామా లింగయ్య, చిత్రం నరేష్,శ్రీకాంత్,శివ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి జిల్లా కేంద్రంలో నివాళులు.



**భువనగిరి,ఏప్రిల్ 16**

(ప్రజాజ్యోతి)కాంగ్రెస్,పార్టీ సీనియర్ నాయకులు పీసీసీ మెంబెర్ మహమ్మద్,జావీద్ ఆకస్మిక మరణం పట్ల భువనగిరి జిల్లా కేంద్రంలోని,ప్రిన్స్ చౌరస్తా వద్ద సేవాదళ్ ఆధ్వర్యంలో వారి చిత్ర,పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్బంగా పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి,కొత్తగూడెం భద్రాచలం అబ్సర్వర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్,మైనారిటీ నాయకులు మహమ్మద్ అతహర్,సేవాదల్ ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజ్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు కరుడు గట్టిన కాంగ్రెస్ వాది మహ మ్మద్ జావిద్ పార్టీ కష్ట కాలంలో ఎన్నో సేవలు చేశారని కొనియా డారు. ఖమ్మం జిల్లాలో పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీ కి అండగా,నిలిచి నేడు పార్టీ అధికారంలో రావడంలో ఖమ్మం జిల్లాలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. అదేవిదంగా పార్టీ లో అంచెలంచెలుగా ఎదిగి నేడు పీసీసీ లో స్థానం సంపాదిం చిన,నాయకులు జావిద్ అని అన్నారు. జావిద్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు. అదేవిదంగా దేవుడు వారి కుటుంబానికి ధైర్యం ఇవ్వాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియ చేసారు. ఈ కార్యక్రమం లో సేవాదల్ పట్టణ అధ్యక్షులు 19 వ,వార్డ్ ఇంచార్జి డాకూరి ప్రకాష్,సేవాదల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వాజీద్,మైనారిటీ సీనియర్ నాయకులు షరీఫ్,డీసీసీ ఉపాధ్యక్షులు చుక్కస్వామీ, శాదిఖానా చైర్మన్ ఏజాజ్, మాజీ కౌన్సిలర్ ఈరపాక నర్సింహా, బార్,అసోసియేషన్ అధ్యక్షులు విద్యా సాగర్ కాంగ్రెస్,నాయకులు జిన్నా మల్లేష్, గుర్రాల శ్రీనివాస్. శివ,దర్గాయి హరిప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి నివేదికపై మండల స్థాయి సమావేశం

చింతలపాలెం, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి): చింతలపాలెం మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి నివేదికపై మండల స్థాయి సమావేశం నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ (ఎడి సర్వేలెన్స్) శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తహశీల్దార్ రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో రామచంద్రయ్య, ఎంపీవో భూపాల్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు. ముందుగా వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ తమ విభాగాలకు సంబంధించిన పథకాల అమలు విధానం, ప్రగతి వివరాలను



వివరించారు. తహశీల్దార్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలు పారదర్శకంగా జరుగుతోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎంపీడీవో రామచంద్రయ్య మాట్లాడుతూ గ్రామ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని, ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరాల కొండారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పలు సంక్షేమ పథకాలు అమలులోకి వచ్చినట్లు తెలిపారు.

# ప్రజా పాలన మండల స్థాయి సమావేశం

## సమస్యలు విన్నవించిన సర్పంచ్ లు పరిస్కారిస్తామన్న అధికారులు

## హామీలు అమలు కావటం లేదంటున్న ప్రజలు సమాధానం చెప్పలేని నాయకులు

**పాలకవీడు, ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి ):**

మండలంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం గుడుగుంట్లపాలెం రైతు వేదికలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి శంకర్ పాల్గొని ప్రజా పాలన అమలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, ప్రజలకు అందించాల్సిన సేవలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారుల పనితీరును పరిశీలించి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో కొంతమంది సర్పంచ్లు మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో పోలీస్ శాఖ నిర్వహిస్తున్న రోడ్డు భద్రత వారోత్సవాలు తప్ప ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగడం లేదు ఉపాధి హామీ పథకం పేస్ గుర్తింపు హాజరు చాలా ఇబ్బందిగా మారింది చాలా మంది కూలీలకు పని చేసిన హాజరు పడక డబ్బులు రావట్లేదు అన్ని వాపోతున్నారు ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోతున్నాయి కొన్ని శాఖల అధికారులు తూతు మంత్రంగా పనులు చేస్తున్నారని ఆరోపించారు. ఎండాకాలం ఎండలు ఎక్కువగా ఉన్నందన విద్యుత్ అంతరాయం సంబవించకుండా చూడాలని పలువురు సూచనలకు గాను మండల ఏ ఎ పందిరి శ్రీనివాస్ సమాధానమిస్తూ గ్రామాలలో ట్రాన్స్ఫార్మ్ ల ఎర్త్ పైపులకు నీరు పాయించాలని సెక్రెటరీ లకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విద్యార్థులు పెంపు కు కృషి చేయాలనే సూచనలకు, ప్రతి పాఠశాలను విజిట్ చేస్తూ అక్కడ ఉన్న లోపాలను ఉన్నతధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిస్కారం చేస్తామని, పాఠశాలలో విద్యార్థులను పెంచే విధంగా బడి బాట కార్యక్రమం చేస్తున్నాని ఎం ఈ ఓ కాటయ్య సమాధానం ఇచ్చారు. ఎస్సై కోటేష్ మాట్లాడుతూ ప్రతిఒక్క వాహన చోడకుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, హెల్మట్ లేని ప్రయాణం ప్రమాదకరం అని సూచించారు. మండలంలోని సమస్యలు మా దృష్టికి తెచ్చిన సత్వర పరిష్కరానికి కృషి చేస్తామని మండల తాశీల్దార్ కమలాకర్ సూచించారు. మూసి ఒడ్డు సింగారం, రావి పహాడ్, నాగిరెడ్డి గూడెం సర్పంచులు మాట్లాడుతూ రావి పహాడ్ గ్రామానికి రోడ్డు గుంతల మయం అయిందని రోడ్డు వేయించాలని, సింగారంలో ఉపాధి హామీ పనులలో డబ్బులు పడటం లేదని, విద్యుత్ సమస్యలు అధికారుల దృష్టికి తెచ్చారు. నాగిరెడ్డి గూడెం సర్పంచ్ మంద





నాగయ్య మాట్లాడుతూ మండలంలో ని 22 గ్రామ పంచాయితీ లలో 6గ్రామ పంచాయిలకు ఈ జి ఎస్, ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులు రాకుండా చేయటం ఏమిటని ప్రశ్నించారు. ఈ విషయం వెంటనే జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.

గుడుగుంట్ల పాలెం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నేను కాంగ్రెస్ పార్టీ నాయకుడు ని మా గ్రామంలో గ్రామ సభ లో మాకు పించెను పెంచుతాని చెప్పారు పెంచలేదని, మండలం లో ఏ ఒక్క గ్రామానికి ఒక్క ఇళ్లు ఇవ్వలేదని ప్రజలు నిలదీస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపి డి ఓ లక్ష్మి, తాశీల్దార్ కమలాకర్, ఎస్సై కోటేష్, ఎ ఓ కళ్యాణ్ చక్రవర్తి, ఎం ఈ ఓ కాటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి, డా శ్వేత పలు శాఖల అధికారులు, పంచాయితీ సెక్రటరీ లు, సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మార్తి ముత్తమ్మ మృతి బాధాకరం

**నడిగూడెం , ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి:**

మారుతి ముత్తమ్మ మృతి బాధాకరమని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. నడిగూడెం మండలం కరివిరాల గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ మార్తి ఉపేందర్ అమ్మ మార్తి ముత్తమ్మ అనారోగ్యంతో మరణించగా గురువారం కుటుంబాన్ని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పరామర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలియజేశారు నివాళులు అర్పించిన వారిలో కరివిరాల గ్రామ సర్పంచ్ మారోజు పార్వతమ్మ, ఉప సర్పంచ్ రెడబోతు కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి, మండల సమన్వయ నాయకులు అనంతుల ఆంజనేయులు, కురాకుల కృష్ణమూర్తి, నలమాద నారాయణరావు, పోటు ప్రసాద్, షేక్ జలీల్, గురుమూర్తి, వార్డు సభ్యులు జనిపాష, రెడబోతు శోభా, గద్దల పుల్లయ్య, పాతకోట్ల రవి, యూత్ నాయకులు కమల్ రెడ్డి, గుండు ఉపేందర్, అశోక్ రెడ్డి, వంగూరి రమేష్, పీర్ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు కష్టాలు..

### మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

### వడ్ల కొనుగోలులో భారీ కుంభకోణం..

### అధికారుల తీరుపై మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం..

### ప్రొటోకాల్ ఉల్లంఘిస్తే ఊరుకోం..

**నకిరేకల్ ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి)**

నకిరేకల్ నియోజకవర్గంలో అధికారుల ఏకపక్ష వైఖరి, వడ్ల కొనుగోలు కేంద్రాల్లో సాగుతున్న అడ్డగోలు దోపిడీపై నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం నకిరేకల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు కష్టాలు మొదలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.

రాజకీయ ఏజెంట్లతో రైతులకు ఉరితాడు

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఐకేపీ, పీఏసీఎస్ మరియు మహిళా సంఘాల ద్వారా ఎంతో పారదర్శకంగా కొనుగోళ్లు జరిగేవని చిరుమర్తి లింగయ్య గుర్తు చేశారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తన పార్టీ కార్యకర్తలను ఏజెంట్లుగా నియమించి, రైతుల రక్తాన్ని తాగుతోందని విమర్శించారు. వారి స్వార్థం కోసం రైతుల కష్టార్జితాన్ని దోచిపెడుతున్నారని మండిపడ్డారు.

?అంకెల్లో దోపిడీ.. క్వింటాకు 7 కేజీల నష్టం!

?ధాన్యం తూకాల్లో జరుగుతున్న మోసాలను ఆయన లెక్కలతో సహా వివరించారు: ?అదనపు తూకం: గతంలో బస్తాకు 40.కేజీల 700.గ్రామ ఉంటే, ఇప్పుడు బలవంతంగా 42 కేజీలు తూకం వేయిస్తూ క్వింటాకు 5 కేజీల పంటను అదనంగా లాగేసుకుంటున్నారు. ?రిజిస్టర్ల మాయాజాలం: కొన్ని చోట్ల బస్తాకు 37 కేజీలు తూకం వేసి, రికార్డుల్లో మాత్రం 35 కేజీలే రాస్తున్నారని.. ఇలా క్వింటాకు మరో కేజీ, అంటే మొత్తంగా 7 కేజీల వరకు రైతులు నష్టపోతున్నారని ధ్వజమెత్తారు.

?అధికారులకు హెచ్చరిక చట్టం తన పని తాను చేస్తుంది. ?ప్రభుత్వ కార్యక్రమాల్లో కనీస ప్రొటోకాల్ పాటించడం లేదని అధికారులపై లింగయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులను పక్కన పెట్టి, కాంగ్రెస్ కార్యకర్తలతో శంకుస్థాపనలు చేయడంపై మండిపడ్డారు. "అధికారులు కాంగ్రెస్ తొత్తులుగా మారకండి, ఈ ప్రభుత్వం శాశ్వతం కాదు. నిబంధనలు ఉల్లంఘిస్తే భవిష్యత్తులో కఠిన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది" అని హెచ్చరించారు. పోలీసుల వేధింపులు.. కలెక్టరేట్ ముట్టడికి పిలుపు చిన్న చిన్న కారణాలతో బీఆర్ఎస్ కార్యకర్తలపై



అక్రమ కేసులు బనాయిస్తున్నారని, పోలీసు వ్యవస్థను రాజకీయ కక్షలకు వాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు నిధులు రాక, కరెంటు లేక రైతులు అల్లాడుతున్నారని.. తక్షణమే అదనపు తూకాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని స్పష్టం చేశారు. పాల్గొన్న నాయకులు: ఈ సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, నకిరేకల్ మరియు కేతపల్లి మండల పార్టీ అధ్యక్షులు ప్రగడపు నవీన్ రావు, మారం వెంకట్ రెడ్డి, సర్పంచ్ గొర్ల వీరు, మాజీ కౌన్సిలర్లు పల్లె విజయ్ గుర్రం గణేష్ మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షలను నెరవేర్చటమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం.

### ఏఎంసి చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్.

**నడిగూడెం, ఏప్రిల్ 16 ,ప్రజా జ్యోతి:**

తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను అమలు చేసే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నది కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు మండల ప్రత్యేక అధికారి సతీష్ కుమార్ అధ్యక్షతన మండల సభ నిర్వహించారు. సమావేశంలో మొదటగా తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణతో ప్రారంభించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సందేశము చదివారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ. గ్రామాల అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములు చేసేందుకు ప్రజా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం చేపట్టిందన్నారు. ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ అర్హులకు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమ ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ అమలు చేస్తుందన్నారు. ప్రజల మద్దతు ఎప్పుడు ప్రజా ప్రభుత్వానికి ఉండాలని కోరారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు మండలాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. సభలో మండల స్థాయి అధికారులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఓఏపీ పెన్షన్లు 1530, డిజేబుల్ పెన్షన్లు 516, వితంతు పెన్షన్లు 1516, కల్లు గీత కార్మిక సంఘం పెన్షన్లు 201, ఒంటరి మహిళలు 193, వీవర్స్ మూడు పెన్షన్లు మొత్తం 3963 పెన్షన్లు వస్తున్నట్లు ఎంపీడీవో మల్సూర్ నాయక్ తెలిపారు. తాసిల్దార్ సూరయ్య మాట్లాడుతూ మండలంలో నూతనంగా 1256 కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఏపీఎం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ 25 కోట్లకు గాను 25 కోట్ల బ్యాంకు లింకేసు సాధించటం జరిగిందని మండల వ్యాప్తంగా 7629 ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఏఎస్ఐ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, మండలంలో ఒక గ్రామ పంచాయతీని ఎంపిక చేసి ఆ గ్రామ పంచాయతీ పరిధిలో హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే జరిమానా వేసే విధంగా ఆయా గ్రామాల సర్పంచులు తీర్మానం చేయాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని సూచించారు.సిహెచ్ వైద్యాధికారి విద్యాసాగర్ మాట్లాడుతూ నెలకు ?3,000 ఓపిలు వస్తున్నట్లు, 30,40 డాగ్ బైట్ కేసులు వస్తున్నట్లు తెలిపారు. త్వరలో సిహెచ్ సి సెంటర్కు డయాలసిస్ సెంటర్ రావచ్చని తెలిపారు.ఐసిడిఎస్ అధికారి సరిత మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 157 గర్భిణీ స్త్రీలు,117 మంది బాలింతలు, ఒక 1088 పిల్లలు ఉన్నట్లు తెలిపారు మండల వ్యాప్తంగా 34 అంగన్వాడి కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. ఎంఈఓ సత్యనారాయణ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 200 పైగా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని కోరారు.రత్నవరం సిరిపురం ఫ్రీ ఫైన్ మరి ఎడ్యుకేషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏవో మల్సూర్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాపురం సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు,పలు శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.




## డబల్ రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలి.. సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్



**ఆత్మకూరు ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి)**

మండల కేంద్రంలోని మోత్కూర్--భువనగిరి ప్రధాన రహదారి నుంచి హైస్కూల్ వరకు నిర్మిస్తున్న డబుల్ రోడ్డుకు ఆనుకుని ఉన్న పాత విద్యుత్ స్తంభాలను తొలగించి, రోడ్డుకు దూరంగా ఇరువైపులా నూతన స్తంభాలను ఏర్పాటు చేయాలని స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ గురువారం మండల విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ ఏఈ ప్రవీణ్‌కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఇండ్లకు ఆనుకుని ఉన్న పాత స్తంభాలు ప్రమాదకరంగా మారాయని, స్తంభాల మధ్య దూరం ఎక్కువగా ఉండటం వల్ల వైర్లు మనుషులకు అందే స్థాయిలో ఉన్నాయని తెలిపారు. శివాలయం సమీపంలోని కాలనీలో కొత్తగా నిర్మించిన ఇండ్లకు విద్యుత్ సరఫరా కల్పించాలని కూడా కోరారు. డబుల్ రోడ్డుకు ఆనుకుని ఉన్న స్తంభాల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే నూతన స్తంభాలను ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## నూతన చర్చి పనుల పరిశీలన

చింతలపాలెం, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి): మండలంలోని చింత్రియాల ఆర్అండ్ఆర్ సెంటర్‌లో నిర్మాణంలో ఉన్న నూతన చర్చి పనులను జిల్లా జాయింట్ కలెక్టర్ కే. సీతారామరావు గురువారం పరిశీలించారు. చర్చి నిర్మాణానికి 18 లక్షలు కేటాయించగా 2018 లో నిర్మాణం చేపట్టారు. కాగా బిల్లుల చెల్లింపుల ఆలస్యం కావడంతో సంబంధించిన బిల్లుల మంజూరు కోసం సమర్పించిన దరఖాస్తుల ఆమోద ప్రక్రియలో భాగంగా ఈ తనిఖీ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతి, నాణ్యతపై ఆయన సమీక్ష నిర్వహించి, పనులు నిబంధనలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెం తహసిల్దార్ రామకృష్ణారెడ్డి, ఆర్ఐ ఆత్రేయ, సర్పంచ్ సకినాల తిరుపతి రావు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై సమీక్ష సమావేశం

**గరిడేపల్లి,ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని రైతు వేదికలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు, సిబ్బంది హాజరై ప్రణాళిక అమలుపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ ప్రణాళిక ద్వారా గ్రామ స్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని తెలిపారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా వివిధ రంగాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. పేదల సంక్షేమం,మౌలిక సదుపాయాల అభివృద్ధి,ఆరోగ్య,వ్యవసాయ,విద్య రంగాల్లో చేపట్టిన కార్యక్రమాల అమలుపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇంకా పూర్తికాని పనులను వేగవంతం చేసి,నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలకు అందించే సేవల్లో పారదర్శకత,వేగం పెంచేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి శాఖ తమ లక్ష్యాలను సమయానికి పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని స్పష్టం చేశారు. ప్రజా



ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలుకు మరింత వేగం తీసుకురావడంలో కీలకంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సిహెచ్ పార్థసారథి,తహాసిల్దార్ స్రవంతి, ఎంపీడీవో సరోజ,ఏవో ప్రీతమ్ కుమార్,ఎంఈఓ ఛత్రు నాయక్, డాక్టర్ నరేష్,ఏఎస్ఐ జగన్,ఏపీ ఓ సురేష్,ఏపీఎం అజయ్, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు,మండల అధికారులు,ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, రెవిన్యూ సిబ్బంది,మండల పరిషత్ సిబ్బంది,అంగన్వాడి కార్యకర్తలు,వైద్య ఆరోగ్య సిబ్బంది,ఆశ వర్కర్లు,ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై మండల స్థాయి సమావేశం




**తుంగతుర్తి, ఏప్రిల్ 16,(ప్రజా జ్యోతి):**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలపై మండల స్థాయి సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శేషు కుమార్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగు నాయక్, హౌసింగ్ డిఈ సిద్ధార్థ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం చేపట్టిందని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు ఈ యొక్క కార్యక్రమం చేపట్టిందన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు ఈ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తమ నివేదికలను సమావేశంలో ప్రవేశ పెట్టారు. ఈ సమావేశంలో పలు గ్రామాల సర్పంచులు ఇందిరమ్మ ఇళ్లు, కరెంటు సమస్యలు, త్రాగునీరు వంటి సమస్యలను పరిష్కరించాలని దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో తహశీల్దార్ దయానందం, ఎంఈఓ బోయిని లింగయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, సీడీపీఓ శ్రీజ, అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ఫిల్టర్ బహుకరించిన సర్పంచ్.. జటంగి నాగలక్ష్మి గణేష్

నూతనకల్... ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామ సర్పంచ్ జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్ లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిని సునీతకు వాటర్ ఫిల్టర్‌ను గురువారం బహుకరించారు. ఈ కార్యక్రమం మండల కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడింది. గ్రామంలో స్వచ్ఛమైన తాగునీటి అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ఫిల్టర్‌ను అందజేసినట్లు సర్పంచ్ తెలిపారు. ప్రజలు శుభ్రమైన నీరు



సేవించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి సర్పంచ్‌ను అభినందిస్తూ, గ్రామాభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రశంసించారు. గ్రామ ప్రజలకు మేలు చేసే ఇలాంటి కార్యక్రమాలు మరింతగా కొనసాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అధికారులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపి ఎంపీ తేజస్వి సూర్య ను సస్పెండ్ చేయాలి

**తెలంగాణ సర్పంచ్ల సంఘం జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ డిమాండ్**

**సంస్థాన్ నారాయణపురం,**

ఏప్రిల్ 16, ( ప్రజాజ్యోతి ) : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును గతంలో ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా లు ఎద్దేవా చేశారని ఈరోజు పార్లమెంటులో బిజెపి ఎంపీ తేజస్వి సూర్య పాకిస్తాన్ ఏర్పాటుతో పోల్చారని తెలంగాణ సర్పంచ్ల సంఘం జేఏసీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ తీవ్రంగా విమర్శించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కర్ణాటక బిజెపి ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ విభజనను పాకిస్తాన్ విభజనతో పోల్చడం పట్ల తీవ్రంగా ఖండించారు. దశాబ్దాలుగా తెలంగాణ కోసం ప్రజలంతా పోరాడి ప్రాణాలను అర్పించి సాధించుకున్నారని స్పష్టం చేశారు. అలాంటి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును బిజెపి పార్టీ వ్యతిరేకించడాన్ని తీవ్రంగా ఖండించారు. తక్షణం ఎంపీ తేజస్వి సూర్య పై స్పీకర్ చర్యలు తీసుకోవాలని, దేశరత్తుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని యాదయ్య గౌడ్ డిమాండ్ చేశారు. లేదంటే తెలంగాణలో బిజెపికి పుట్టగతులు ఉండవని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు బిజెపి వ్యవహారాలను గమనిస్తున్నారని సరియైన సమయంలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.



## ప్రజల సమస్యలే ప్రభుత్వానికి అజెండా

**- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి)**

ప్రజా పాలన--ప్రగతి కార్యక్రమంలో భాగంగా మండలంలోని బాలాజీ గార్డెన్స్‌లో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యలే ప్రభుత్వానికి ప్రధాన అజెండా అని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

విద్య, వైద్య, ఆరోగ్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన తెలిపారు. రేషన్ కార్డులను త్వరితగతిన అందించడంతో పాటు సాగునీరు, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రభుత్వ పథకాల అమలు సమర్థవంతంగా జరగాలంటే ప్రజల భాగస్వామ్యం అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్యాడీ క్లీనర్ యంత్రాలు పంపిణీ చేయడంతో పాటు షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లైసెన్స్ లేకుండా బండి నడపవద్దు

కోదాడ టౌన్, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):

కోదాడ గురువారం నాడు కోదాడ పట్టణంలో పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో కోదాడ పట్టణం ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి పాల్గొని మాట్లాడినారు. తెలంగాణ రాష్ట్రం" ప్రజా పాలన ప్రణాళికా ప్రగతి "కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత పాటించవలసిన నియమ నిబంధనలను తెలియజేసినారు. విద్యార్థులు లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే, వారి తల్లిదండ్రులకు జైలు శిక్ష పడుతుందని, త్రిబుల్ రైడింగ్ చేయవద్దు, వాహనంపై నడిపే వారితో పాటు కూర్చున్న వారు కూడా హెల్మెట్ ని ధరించాలని, అతివేగంగా వాహనాలు నడపొద్దు ప్రాణాలను కోల్పోవద్దు అని విద్యార్థులకు తెలియజేప్పినారు. సెల్ ఫోనులో వాట్సప్ ఫేస్బుక్ ఇంస్టాగ్రామ్ లలో పరిచయం లేని వారి రీల్స్ చూడవద్దు, లింకులు తెరవొద్దు, విద్యా విషయ పరిజ్ఞానం కోసమే సెల్ ఫోన్ ఉపయోగించాలని, సైబర్ క్రైమ్ దూరంగా ఉండాలని, విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి, తల్లిదండ్రులకు సంతోషాన్ని కీర్తి ప్రతిష్టలు తేవాలని, ఉజ్వల భవిష్యత్తు కోసం కష్టపడాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి మార్కండేయ, ట్రాఫిక్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నూతన తహసిల్దార్‌ను కలిసిన సర్పంచ్ లు

పెన్ పహాడ్ ఏప్రిల్16(ప్రజా జ్యోతి): మండలంలో ఇటీవల నూతన తహసిల్దార్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్ రెడ్డిని పలు గ్రామాల సర్పంచ్ లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామాల్లో అమలు అవుతున్న ప్రభుత్వ పథకాలకు సంబంధించి ప్రజలకు అవసరమైన జనన,మరణ, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఈబీసీ, ఫ్యామిలీ మెంబర్ ధ్రువీకరణ పత్రాలు వంటి సర్టిఫికెట్లను జాప్యం లేకుండా త్వరితగతిన జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ అంశాలపై తహసిల్దార్‌తో సర్పంచులు చర్చించారు. గ్రామాల నుండి వచ్చే ప్రజలకు అవసరమైన సేవలు ఎటువంటి ఆటంకాలు లేకుండా వేగంగా అందేలా చర్యలు తీసుకోవాలని సర్పంచులు విజ్ఞప్తి చేశారు. తహసిల్దార్‌ను కలిసిన వారిలో పెన్పహాడ్ సర్పంచ్ ఒగ్గు రవి, గాజుల మల్కాపురం సర్పంచ్




నాతాల వెంకటరెడ్డి, సింగరెడ్డి పాలెం సర్పంచ్ ఒగ్గు కిరణ్, తంగళ్ళగూడెం సర్పంచ్ పందుల వెంకటేశ్వర్లు, నాగులపహాడ్ సర్పంచ్ నిరంజన్ రెడ్డి ఉన్నారు.

# విద్యార్థులకు టీఎల్ఎం కిట్ల పంపిణీ

మేళ్లచెరువు, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి): మేళ్లచెరువు మండల వనరుల కేంద్రం లో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు టీఎల్ఎం కిట్లు, ఆట వస్తువులు, బొమ్మలను గురువారం మండల విద్యాధికారి ఫాతిమా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా




ఎస్ కే ఫాతిమా మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు సాధారణ విద్యార్థుల మాదిరిగా చదువుకొని అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్‌పీలు ఎం. అర్వపల్లి, రామారావు, దస్తగిరి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పాఠశాలకు నూతన గేటు బహూకరణ

నేరేడుచర్ల ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి ) నేరేడుచర్ల మండలం సోమవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ పీఎం సిరి ఉన్నత పాఠశాల మెయిన్ గేట్ (ముఖద్వారం) గేట్లు బహూకరణ చేసిన "వీకేవి" ఫౌండేషన్ చైర్మన్ కృష్ణవేణి వారి తండ్రి జ్ఞాపకార్థంగా "మంగయ్య (హిందీ పంతులు) జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసి ఓపెనింగ్ రావడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ అధ్యక్షులు మండల ప్రధాన కార్యదర్శి హై స్కూల్ హెడ్మాస్టర్ ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు గ్రామ సర్పంచ్ గారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్నతంగా విద్యావంతులు



ప్రభుత్వ ఉద్యోగులు గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా సహాయపడాలని ఆకాంక్షించారు మరియు వీకేవి ఫౌండేషన్ చైర్మన్ గారు కృష్ణవేణి మాట్లాడుతూ మా నాన్న జ్ఞాపకంగా పాఠశాలకు ముఖద్వారం ఏర్పాటు చేయటం చాలా సంతోషంగా ఉంది మరియు ముందు రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయడానికి గ్రామస్తులకు సహకరిస్తాను అన్నారు

# ఐకెపి కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయాలి

**పెన్ పహాడ్, ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి):**

మండలంలోని అనాజిపురం గ్రామంలో ఉన్న ఐకెపి కేంద్రాలకు వరి ధాన్యం వచ్చి 23 రోజులు గడుస్తున్నా, నేటికీ కాంటాలు వేయకపోవడంపై రైతు సంఘం మండల కార్యదర్శి వీరబోయిన రవి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన ఐకెపి కేంద్రాన్ని సందర్శించి రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా వీరబోయిన రవి మాట్లాడుతూ రైతులు ఆష్టకష్టాలు పడి పండించిన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకువస్తే, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే ధాన్యానికి కాంటాలు వేసి, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని (లిఫ్టింగ్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రైతు సంఘం ప్రధాన డిమాండ్లు తక్షణ కొనుగోళ్లు ఐకెపి కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కాంటా వేసి కొనుగోలు చేయాలి. సన్న గింజ బోనస్ సన్న రకం వరి పండించిన రైతులకు ప్రభుత్వం ప్రకటించిన బోనస్ అందించాలి. రైతుబంధు,రైతు భరోసా నిధులను విడుదల చేయడంతో పాటు, రైతు బీమా సౌకర్యాన్ని పటిష్టం చేయాలి. రుణాల మంజూరు: రైతాంగానికి వడ్డీ లేని ఋణాలు ఇచ్చి ఆదుకోవాలి. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన రైతు సంఘం నాయకులు వెంపటి లక్ష్మయ్య ఊట్కూరి మల్లారెడ్డి అక్కనపెల్లి బాలయ్య తండు సైదులు బోర గట్టయ్య నూకల వీరమ్మ ఊట్కూరు సైదమ్మ



చెన్ను నాగిరెడ్డి, వెంకట్ రెడ్డి పలువురు రైతులు పాల్గొని తమ గోడును వెళ్లబోసుకున్నారు.ప్రభుత్వం స్పందించి తక్షణమే ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని వారు కోరుతున్నారు.

# రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి దక్కాలని మోకాళ్లపై మెట్లెక్కిన అభిమాని



మునుగోడు, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి): మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై తనకున్న వీరాభిమానాన్ని చాటుకున్నారు.మండలంలోని ముష్టిపల్లి కి చెందిన లింగస్వామి తన అభిమాన నాయకుడికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కాలని కాంక్షిస్తూ ఆయన అత్యంత కఠినమైన మొక్కును చెల్లించుకున్నారు. ముష్టిపల్లి గ్రామం నుండి నార్కట్‌పల్లి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన చెరువుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం వరకు లింగస్వామి పాదయాత్ర చేపట్టారు. రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఈ యాత్ర సాగించారు. చెరువుగట్టు చేరుకున్న అనంతరం, లింగస్వామి గుట్టపై ఉన్న స్వామివారి సన్నిధికి మోకాళ్లపై మెట్లు ఎక్కుతూ వెళ్లారు.ఎండ ను సైతం లెక్కచేయకుండా భక్తితో,తన నాయకుడిపై ఉన్న ప్రేమాభిమానాలతో ఈ కఠినమైన మొక్కును పూర్తి చేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి దక్కితే మునుగోడు నియోజకవర్గంతో పాటు జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా అభిమానులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# శివారెడ్డిగూడెంలో కాంగ్రెస్ జోరు ... ఎమ్మెల్యే సమక్షంలో భారీ చేరికలు

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి)**

మండలంలోని శివారెడ్డిగూడెం గ్రామానికి చెందిన వరాల రేవంత్ రెడ్డి 50 మంది కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి వారిని ఆహ్వానిస్తూ హర్షం వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి ఈ చేరికలు మరింత ఊపును ఇస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, జిల్లా నాయకులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, సామా మధుసూదన్ రెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, గ్రామ సర్పంచ్ బొక్క మల్లారెడ్డి, ఉప సర్పంచ్ చిలుకల సంతోష్ యాదవ్, వారాల రామచంద్రారెడ్డి, నారి మహేష్, చినుకుల శివకుమార్, సరసాని కృష్ణవేణి, వారాల కరుణ తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ పట్టణ అభివృద్ధిపై దృష్టి: ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):**

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా దేవరకొండ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన పట్టణ స్థాయి సభలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కౌన్సిలర్లు కలిసి పట్టణ అభివృద్ధిపై సమగ్ర చర్చ జరిపారు.సభలో పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రోడ్ల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు వంటి కీలక అంశాలకు ప్రాధాన్యతనిస్తూ కార్యాచరణ ప్రణాళికలు రూపొందించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వార్డుల వారీగా అభివృద్ధి పనులకు నిధులు కేటాయించినట్లు అధికారులు వెల్లడించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి రెండేళ్లు మూడు నెలలు పూర్తయ్యాయని, ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా కొనసాగిస్తున్నామని తెలిపారు.మేము పాలకులు కాదు ప్రజల సేవకులం అన్న భావనతో ప్రజల ఆకాంక్షలే కేంద్రబిందువుగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అన్ని శాఖల సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి జరుగుతోందన్నారు. మహాలక్ష్మి, ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళా సాధికారత వంటి పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.తెలంగాణ రైజింగ్ -- 2047 విజన్‌తో రాష్ట్రాన్ని





అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా న్యాయవాదుల విశ్రాంతి గది ప్రారంభం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 16,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణంలోని కోర్టుల సముదాయంలో మహిళ న్యాయవాదులకు కొత్తగా ఏర్పాటు చేసిన విశ్రాంతి గదిని గురువారం బార్ అసోసియేషన్ అవుట్ గోయింగ్ ప్రెసిడెంట్ నేతి సత్యనారాయణ ప్రారంభించారు.స్థానికంగా ఉన్న నాలుగు కోర్టుల్లో మహిళ న్యాయవాదుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుండటంతో వారికి విశ్రాంతి, ఉపశమనం కోసం గది ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహిళ న్యాయవాదులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గౌరు వెంకటేశ్వర్లు,ఎ.భూపతిరెడ్డి, రాయారపు భాస్కర్, ఎండి.ఇక్బాల్, సైదులు, ఎండి.ఇబ్రహీం, అస్మా, సంతోష, లక్ష్మి, కొంక నిర్మల తదితరులు పాల్గొన్నారు.






# క్షయ నిర్మూలన సామాజిక బాధ్యత



**గరిడేపల్లి,ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి):**

క్షయవ్యాధి నిర్మూలన సామాజిక బాధ్యత అని డాక్టర్ నరేష్ అన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నిక్షయ్ శిబిర్(క్షయ వ్యాధి)కార్యక్రమాన్ని సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య, డాక్టర్ నరేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ మాట్లాడుతూ భారతదేశాన్ని క్షయ రహిత దేశంగా మార్చేందుకు "నిక్షయ్ శిబిర్ ప్రచారం" పేరుతో 100 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా స్పుటం పరీక్షలు,ఎక్స్‌రేలు నిర్వహించి క్షయ వ్యాధిని ముందుగానే గుర్తిస్తున్నారు.అలాగే సైట్ టీవీ ఇంజక్షన్ ద్వారా క్షయ బ్యాక్టీరియా ఉన్నదా లేదో నిర్ధారిస్తున్నారు. పరీక్షల్లో పాజిటివ్‌గా తేలిన వారికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా టిబి మందులు అందిస్తున్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని పరీక్షలు చేయించుకోవాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, గ్రామ ఉపసర్పంచ్ మాతంగి సంజీవ, డాక్టర్ సంతోష్,సుష్మ,అశోక్,సిహెచ్‌ఓ తీగల నరసింహ,సూపర్వైజర్ అంజయ్య గౌడ్,వెంకటరమణ,స్టాఫ్ నర్స్ యశోద, ఏఎన్ఎం కవిత,అంజలి తదితరులు పాల్గొన్నారు.

# 'దళిత రత్న' సోమారం శంకర్ మాదిగకు ఘన సన్మానం

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి)

తెలంగాణ ప్రభుత్వం అందించిన 'దళిత రత్న' అవార్డు గ్రహీత సోమారం శంకర్ మాదిగను పోచంపల్లిలో నాయకులు ఘనంగా సన్మానించారు. రవీంద్రభారతిలో జరిగిన అంబేద్కర్ జయంతి



వేడుకల్లో ఈ పురస్కారం పొందిన ఆయనను స్థానికంగా శాలువాలు, పూలమాలలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, కొండమడుగు ఎల్లస్వామి, సర్పంచ్ పెరుమాండ్ల మహాలక్ష్మి దానయ్య, మాజీ సర్పంచ్ యాకరి రేణుక నర్సింగరావు, వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో భాగంగా మండల సభ

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 16, (ప్రజాజ్యోతి):

"ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" (99 డేస్ కార్యక్రమం)లో భాగంగా గురువారం కొండమల్లేపల్లిలోని వాసవి కళ్యాణ మండపంలో మండల సభ నిర్వహించారు. ఎంపీడీవో ఎన్. సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ప్రభుత్వ పథకాల అమలుపై వివరించారు.మండల స్థాయి సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై అధికారులతో చర్చించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మండల ప్రత్యేక అధికారి టి. విజయేందర్ రెడ్డి నోడల్ అధికారిగా పాల్గొని మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమంలో మండల అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల సమావేశం.

### .గైర్హాజరైన హెచ్ డబ్ల్యూ ఓ, ఎక్సైజ్ శాఖ

**నాగారం ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి.**

నాగారం మండల పరిధిలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మండల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రజాప్రతినిధులు అధికారులు చొరవ చూపాలని అన్నారు. అధికారులు ప్రగతి ప్రణాళిక నివేదికలను చదివి వినిపించారు. మండల విద్యాధికారి అంగన్వాడి సూపర్వైజర్లపై గ్రామ సర్పంచులు ప్రజలు పాఠశాలలను అంగన్వాడి కేంద్రాలను పర్యవేక్షించడం లేదంటూ ప్రత్యేక అధికారికి ఫిర్యాదు చేశారు. ఈటూరు అంగన్వాడి భవనం శిథిలావస్థకు చేరి ప్రమాదకర పరిస్థితిలో ఉందని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని సమావేశంలో సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులు కల్పించాలని కోరారు. మండల ప్రత్యేక అధికారి ఫిర్యాదులను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. సమావేశ ముఖ్య అతిథి మాట్లాడిన అనంతరం జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిని నివేదికను చదివి వినిపించడం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ పరిణామం తో సభ మర్యాదను ప్రత్యేక అధికారి నీ అగౌరవ పరిచినట్లు అయింది అని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యు ఎస్ డి ఈ రమేష్ తహసిల్దార్ దేవేంద్ర ప్రసాద్ ఎం పి డి వో బీమ్ సింగ్ సి ఐ నాగేశ్వరరావు ఎస్ ఐ చిరంజీవి ఏ వో కృష్ణ కాంత్ ఎం ఈ ఓ ప్రభాకర్ మండల వైద్యాధికారి నాగరాజు ఎ పి ఎం చంద్రశేఖర్ పి ఆర్ ఎ ఈ ఈ మహేష్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రబాబు సర్పంచులు జి పి ఓ లు కార్యదర్శులు అంగన్వాడి టీచర్ లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రమాణ స్వీకారం చేసిన బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

మిర్యాలగూడ,ఏప్రిల్ 16, ( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ప్రెసిడెంట్ గా గౌరు వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ గా కరుణాకర్, జనరల్ సెక్రటరీ జంగిలి ఎల్లయ్య, జాయింట్ సెక్రటరీ రాయరపు భాస్కర్, కోశాధికారి సైదులు గేమ్స్ కార్యదర్శి భూక్యా రమేష్, మహిళా ప్రతినిధి జ్యోతి,కార్యవర్గసభ్యులుగా వేలాద్రి నర్సింహారావు, గాదె చంద్రశేఖర్రెడ్డి, బంటు మహేష్, సుస్మితలచే ఎన్నికల అధికారి పి.పుల్లారెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కమిటీని పలువురు అభినందించారు.



# తాలు తేమ పేరుతో రైతులను వేధిస్తున్న అధికారులు

## ధాన్యం కొనుగోలు వేగమంతం చేయాలి

మునుగోడు, ఏప్రిల్, 16, (ప్రజా జ్యోతి )
మునుగోడు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర సి.పి.ఐ రైతు సంఘ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది నెల రోజులుగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చ కాంటాల కోసం ఎదురుచూస్తున్న రైతులను తాలు తేమ పేరు తోటి అధికారులు ఇబ్బందులకు గురి చేయటం సరికాదని డిమాండ్ చేశారు సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురజా రామచంద్రం మాట్లాడుతూ నెలల తరబడి ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందికి గురి చేస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఎలాంటి నిబంధనలు పెట్టకుండా ప్రభుత్వ మద్దతు ధర కొనుగోలు చేయాలని ఆరుగాలం శ్రమించి మార్కెట్కు తీసుకొస్తే పలు ఇబ్బందులు పెట్టడం మిల్లర్లు అధికారులు కుమ్మక్కై రైతుల ధాన్యాన్ని తాలు తేమ పేరుతో కొనుగోలుకు నిరాకరించడం సరికాదన్నారు ధాన్యం కొనుగోలును వెంటనే ప్రారంభించి రైతులకు న్యాయం చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని మాట్లాడారు




అనంతరం రాస్తారోకో సందర్భంగా స్థానిక పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు విషయం తెలుసుకున్న స్థానిక తహసిల్దార్ నరేష్ మాట్లాడుతూ రైతులకు న్యాయం చేస్తామని కొనుగోలు వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు అయిన సిపిఐ రైతు సంఘం నాయకులు బిస్మించి కుసోవడంతో పోలీసులు వారిని బలవంతంగా అరెస్టు చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బలుగూరి నరసింహ,తీర్పారి వెంకటేశ్వర్లు,మండల కార్యదర్శి చాపల శ్రీనివాస్,జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి,మాజీ జెడ్పిటిసి గోస్కొండ లింగయ్య,మండల కార్యవర్గ సభ్యులు బండమీది యాదయ్య,మందుల పాండు,ఈదులకంటి కైలాస్,దుబ్బ వెంకన్న,కు రుమర్తి లింగస్వామి,చిరగోని శంకర్, నరసింహ, వెంకన్న,తదితరులు పాల్గొన్నారు

# 30 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన దేవరకొండ విద్యుత్ ఏడి సిరికొండ సైదులు

**దేవరకొండ, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):**

నల్గొండ జిల్లా దేవరకొండలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు చేపట్టిన ట్రాప్లో విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (ఏ.డి.ఈ) సిరికొండ సైదులు రెడ్ హ్యాండెడ్గా పట్టుబడ్డారు.ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, కాంట్రాక్టర్ చేసిన విద్యుత్ పనులకు సంబంధించిన రూ.10 లక్షల బిల్లును ప్రాసెస్ చేసి ముందుకు పంపేందుకు అధికారిక అనుకూలం కల్పించాలనే పేరుతో రూ.30 వేల లంచం డిమాండ్ చేసిన సైదులు, ఆ మొత్తాన్ని స్వీకరిస్తున్న సమయంలో పట్టుబడ్డారు.ఈ పనులు గత ఏడాది అక్టోబర్ 29న తుఫాను కారణంగా దెబ్బతిన్న 33/11 కేవీ విద్యుత్ లైన్ పునరుద్ధరణకు సంబంధించినవి. ఈ లైన్ కంబాలపల్లి సబ్స్టేషన్కు అనుసంధానమై ఉంది.లంచంగా తీసుకున్న నగదును సైదులు వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. విధులను దుర్వినియోగం చేసి అక్రమ లాభం పొందేందుకు ప్రయత్నించినట్లు నిర్ధారించారు.నిందితుడిని అరెస్ట్ చేసి, నాంపల్లి ప్రత్యేక న్యాయస్థానంలో హాజరు పరచనున్నట్లు వెల్లడించారు. కేసు దర్యాప్తులో ఉంది.ఫిర్యాదుదారుడి వివరాలను భద్రతా కారణాల రీత్యా గోప్యంగా ఉంచారు.ప్రజలు ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం కోరితే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1064కు సమాచారం ఇవ్వాలని ఏసీబీ అధికారులు సూచించారు.




# తస్మాత్తు జాగ్రత్త కల్లూరి రామచంద్రారెడ్డి

**ఆలేరు ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి**

నువ్వు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు కల్లూరు రామచంద్రారెడ్డి తస్మాత్ జాగ్రత్త అని మోట కొండూరు మండల పార్టీ అధ్యక్షుడు గంగపురం మల్లేష్, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు వెంకటరెడ్డి అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కల్లూరి రామచంద్రారెడ్డి నిన్ను ఎవరు ఏం చేయలేరు అనుకుంటున్నావా లేక ఇంకా ఎవరు అయినా నేరుతున్నారా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు తాళ్లల్లోకి పోయి కల్లు తాగినట్టు మాట్లాడుతున్నావు జాగ్రత్త అని మండిపడ్డారు. ఇప్పటికైనా నువ్వు జనాలలో తిరగాలి అనుకుంటే నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు లేకుంటే మండలంలో కాకుండా చుట్టూ పక్కల గ్రామాల లో ఉండే ప్రజలు నిన్ను గ్రామాలకు రాకుండా చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ మదర్ గౌడ్, సర్పంచులు బోట్ల నాగేష్, దివ్య మకరజ్యోతి కార్తీక్, బాలరాజు, వాకిటి లింగారెడ్డి, శశిధర్ రెడ్డి, కిష్టయ్య యాదయ్య, సిద్ధులు, ఉదయ్ ,సంజీవ, మహేష్, అశోక్ ,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు



# అంగన్వాడి సూపర్వైజర్ పై చర్యలు తీసుకోవాలి

నూతనకల్... ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశంలో



పంచాయతీ కార్యదర్శులపై చిన్న చూపు వైఖరిని ప్రదర్శిస్తూ మాట్లాడిన ఐసిడిఎస్ సూపర్వైజర్ పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని మండల పంచాయతీ కార్యదర్శులు గురువారం ఎంపీడీవో సునీతకు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల స్థాయి సమావేశంలో సూపర్వైజర్ మాట్లాడుతూ గ్రామంలో గల పంచాయతీ కార్యదర్శులకు అంగన్వాడి కేంద్రాలను సందర్శించే, రికార్డులను పరిశీలించే ఎటువంటి హక్కులు లేవని మీరంతా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమేనని మేమంతా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులమని మీరు చిన్న సాయి కావున మీకు ఎలాంటి అధికారం లేదని సభాముఖంగా మాట్లాడడం సరికాదని వారన్నారు మండల కార్యదర్శులు అందరూ అంతా ముక్తకంఠంతో ఖండిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# కూలీలకు కూలింగ్ క్యాప్స్, మజ్జిగ మానవతా దృక్పథం చూపిన సర్పంచ్

కొండ మల్లేపల్లి, ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి):
కొండ మల్లేపల్లి మేజర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ యుగంధర్ రెడ్డి ఆదర్శంగా నిలుస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. మండలంలోని 8, 9, 10 వార్డుల్లో గత కొన్ని రోజులుగా డ్రైనేజీ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పనులు చేస్తున్న కూలీలకు సర్పంచ్ యుగంధర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఎండను తట్టుకునేలా కూలింగ్ క్యాప్స్, అవసరమైన దుస్తులు అందించడంతో పాటు మధ్యాహ్న సమయంలో చల్లని మజ్జిగను అందజేస్తూ మానవతా దృక్పథాన్ని చాటుతున్నారు.డ్రైనేజీ పనులను క్షణం క్షణం పరిశీలిస్తూ, వార్డు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరుతూ, వారికి మనోధైర్యం కల్పిస్తున్నారు.ఇప్పటివరకు తమ సమస్యలను పట్టించుకున్న నాయకులు లేరని, ప్రస్తుతం సర్పంచ్ యుగంధర్ రెడ్డి స్వయంగా ముందుండి పనులు చేయించడం పట్ల వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. శ్రీమంతుడిలా వచ్చి మా సమస్యలను పరిష్కరిస్తున్నారు అని స్థానికులు అభినందించారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పద్మ వెంకటయ్య, వార్డు సభ్యులు గంట మల్లేష్ యాదవ్, బిజిలీ లింగం, డ్రైనేజీ కాంట్రాక్టర్, కూలీలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యతోనే భవిష్యత్తు నిర్మాణం: గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య

## చిన్నారుల సందడి మధ్య ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**తుంగతుర్తి, ఏప్రిల్ 16,(ప్రజా జ్యోతి):**

ప్రతి వ్యక్తి జీవితంలో అభివృద్ధి చెందాలంటే చదువు ఒక్కటే మార్గమని, విద్యతోనే భవిష్యత్తు నిర్మాణం అవుతుందని గ్రామ











సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య అన్నారు.మండల పరిధిలోని వెంపటి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత జాతీయ గీతాన్ని ఆలపించి, ముఖ్య అతిథుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య మాట్లాడుతూ...విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా విద్యార్థులు ముందుండాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా చిన్నారులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ వేషధారణలతో అందరిని ఆకట్టుకున్నారు. వివిధ చారిత్రక, సామాజిక పాత్రల్లో చిన్నారులు కనిపించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. అదేవిధంగా పాటలు, నృత్యాలు, నాటికలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు మరింత ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామ నరసమ్మ మాట్లాడుతూ... విద్యార్థులలో ప్రతిభను వెలికి తీయడం లో ఇలాంటి కార్యక్రమాలు ముఖ్యమని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా రాణించాలని సూచించారు. చివరగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి వారిని అభినందించారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగి అందరికీ మధుర జ్ఞాపకాలను మిగిల్చింది.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ దాసరి మంజుల రామచంద్రు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కోరుకోప్పుల ఉమా రాణి,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

# బీసీల బడ్జెట్ పెంచక పోవడం దురదృష్టకరం

## ఎన్ఆర్ఐ బీసీ సెల్ అధ్యక్షుడు కిరణ్ కుమార్ దూదిగామ..

**నల్గొండ ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బీసీల బడ్జెట్ పెంచకుండా, బీసీ సబ్ ప్లాన్ ని అమలు చేయకుండానే చర్చలు జరిగిన తీరు, బీసీ లకి అధికార పక్షం, ప్రతి పక్షాలు మోసం చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని ఎన్ఆర్ఐ బీసీ సెల్ అధ్యక్షుడు కిరణ్ కుమార్ దూదిగామ పేర్కొన్నారు. ఎన్నారై బీసీ సెల్ అధ్యక్షుడు దూదిగామ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం లండన్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశంలో బీసీల సంక్షేమం పై చర్చించకుండా, 60% ఉన్న బీసీ లకు తగినంత బడ్జెట్ కేటాయించకుండా, బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్ నిధులు చెల్లించకుండా, బీసీ సబ్ ప్లాన్ పై, రిజర్వేషన్లపై చర్చించకుండా చేయటం సామాజిక న్యాయానికి విరుద్ధమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఇచ్చిన ఎన్నికల హామీ అయిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను అమలు పరిచి, చట్ట సభల్లో బీసీలకు చట్ట సభల్లో సముచిత ప్రాధాన్యం ఇవ్వాలని, కనీసం 27% రిజర్వేషన్ ను రాజ్యాంగ సవరణ ద్వారా అమలు చేయాలని, కనీసం 20 వేల కోట్ల బడ్జెట్ ను ప్రతి ఏటా కేటాయించాలిని డిమాండ్ చేసారు. బీసీ ల పట్ల ప్రభుత్వానికి, ప్రతిపక్షాలకు బీసీ లకు మేలు చేయాలనే చిత్త శుద్ధి లేదని మండి పడ్డారు. జనాభా ప్రాతిపదికన వెంటనే బీసీ ల వాటా అందించాలని, కుల గణన ఆధారంగా ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు చేయాలని డిమాండ్ చేసారు. ఈ ప్రభుత్వం బీసీ సమాజం పై అంకెల గారడీ తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు. ఇకనైనా ప్రభుత్వం మేల్కొని వెంటనే బీసీ లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేకపోతే బీసీ ల ఆగ్రహానికి గురి అయి, రానున్న రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ ఎన్నారై ఉద్యమ సహచరులు వేణు కలకోట, నాగరాజు తౌటం పాల్గొన్నారు..



# చరణ్ శ్రీ ని అభినందించిన జిల్లా కలెక్టర్

రాష్ట్ర లో మొదటి బహుమతి సాధించిన చరణ్ శ్రీ



నల్లగొండ ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి )

డా. బాబు జగ్జీవన్ రామ్, డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతులు సందర్భంగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ వసతి గృహాలలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఉపన్యాస పోటీలలో బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ల ప్రభావం - మారిన బడుగు వర్గాల బతుకు చిత్రం అనే అంశం పై , నల్లగొండ జిల్లా లోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ బాలికల కళాశాల (ఓల్డ్) వసతి గృహానికి చెందిన చరణ్ శ్రీ , రాష్ట్ర వ్యాప్తంగా మొదటి బహుమతి పొంది, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతులు మీదుగా రూ. 5000/- మొదటి బహుమతి అందుకున్న సంధర్బంగా గురువారం జిల్లా కలెక్టర్ చరణ్ శ్రీ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో బి. శశికళ, డిప్యూటీ డైరెక్టర్, ఎల్. సుమలత, వసతి గృహ సంక్షేమాధికారి పాలుగొన్నారు.

# పీఏసీఎస్ కేంద్రాన్ని అకస్మిక తనిఖీ..



## -పలురికార్డుల పరిశీలన

నిడమానూరు, ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి): నిడమానూరు మండలంలోని వేంపాడు పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల ప్రత్యేక అధికారి కె. కృష్ణవేణి గురువారం పరిశీలించారు. మండలకేంద్రంలోని రికార్డులను తనిఖీ చేసి, ధాన్యం సేకరణలో ఎటువంటి అవకతవకలు జరుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే రైతుల నుంచి వడ్లు కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ సత్యం, సర్పంచ్ స్వాతి పరమేష్ ఏవో మునికృష్ణ,ఏఈవో ,పిఏసిఎస్ సొసైటీ సీఈవో జానయ్య,తదితరులు,పాల్గొన్నారు.

# ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు చేరాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

### కోదాడ రైతువేదికలో ఘనంగా 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక' మండల సభ

### ప్రభుత్వ పథకాల అమలుపై అధికారులతో క్షేత్రస్థాయి సమీక్ష

### ?లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం, ప్రభుత్వానికి కృతజ్ఞతలు

కోదాడ రూరల్, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన '99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా గురువారం కోదాడ మండల కేంద్రంలోని రైతు వేదికలో భారీ ఎత్తున మండల సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ముఖ్యఅతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ లక్ష్యం కేవలం పథకాలను ప్రకటించడం మాత్రమే కాదని, అవి అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటమే యంత్రాంగం ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు.?సంక్షేమ పథకాలపై సమగ్ర సమీక్ష,?ముందుగా రాష్ట్ర గీతాలాపన అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని సభికులకు వినిపించారు. ఆ తర్వాత వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో అమలవుతున్న పథకాల పురోగతిని వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, మరియు కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి అంశాలపై లబ్ధిదారుల వివరాలను బహిరంగంగా వెల్లడించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు మంజూరైన వడ్డీ లేని రుణాలు, సన్న బియ్యం పంపిణీ మరియు గ్రామాల్లో వైద్య సేవల అందుబాటుపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.?ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా మరియు మధ్యాహ్న భోజన పథకాల్లో మార్పుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను వెంటనే పరిష్కరించాలని, గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.?సభలో పలువురు లబ్ధిదారులు తమకు అందిన ప్రయోజనాలను వివరిస్తూ ప్రభుత్వంపై నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించిన కలెక్టర్, వాటిని తక్షణమే కంప్యూటరైజ్ చేసి, త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. "జిల్లా యంత్రాంగం నిరంతరం ప్రజల కోసమే పనిచేస్తుంది, ఏ ఒక్క అర్హుడూ సంక్షేమానికి దూరం కాకూడదు" అని ఆయన ఉద్ఘాటించారు.?ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ అలీ, ఎంపీడీవో హుస్సేన్, ఏఈ హౌసింగ్ జేఎస్ఎన్ మూర్తి, ఎంపిఓ రాంబాబు, ఏవో రజని, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# మిల్లర్లు ధాన్యం దిగుమతి చేసుకోవడంలో జాప్యం చెయ్యొద్దు....జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**కనగల్ మండలం జి.యడవల్లి, కనగల్ మండల కేంద్రంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ**

నల్గొండ ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి ప్రతినిధి): మిల్లర్లు తాలు పేరుతో ధాన్యాన్ని అన్ లోడ్ చేసుకోవడం లో జాప్యం చేయవద్దని, అలాగే కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని త్వర త్వరగా కాంటాలు వేసి కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. గురువారం రాత్రి ఆయన కనగల్ మండలం జి.యడవల్లి, కనగల్ మండల కేంద్రంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తాలు ఉన్నందువల్ల మిల్లర్లు ధాన్యాన్ని దించుకోవడంలేదని, అందువల్ల ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కాంటాలు వేయటం లేదని, దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారని తెలుసుకొని జిల్లా కలెక్టర్, పౌరసరఫరాల అధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ధాన్యం కొనుగోలు విషయమై రైతులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులుతో ఆయన మాట్లాడారు. ముందుగా రైతులు మాట్లాడుతూ తాలు ఎక్కువగా లేదని, అయితే మిల్లర్లు తాలు పేరుతో ధాన్యాన్ని దించుకోవడంలేదని, తెలియజేసారు. తాలు చాలా తక్కువగా ఉన్నందున తాలు తీయడం ఇబ్బంది అని వారు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ మిల్లర్లతో ఈ విషయం తాను మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు వెంటనే కాంటాలు ఏర్పాటు చేసి త్వర త్వరగా ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు





పంపించాలని, వర్షము వచ్చే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలులో జాప్యం చేయవద్దని చెప్పారు. ఈ విషయమై మిల్లర్లతో కూడా సమావేశం నిర్వహించి తగు చర్య తీసుకుంటామని ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు మిల్లులకు ధాన్యాన్ని పంపించే విషయాన్ని మిల్లర్లకు ముందుగానే తెలియజేయాలని అన్నారు. వ్యవసాయ అధికారులు తాలు, తరుగును చూసేందుకు మండలంలోని అన్ని కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని ఆదేశించారు. అనంతరం కనగల్ మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, జిల్లా పావుర సరఫరాల మేనేజర్ రాంపతి నాయక్, డిఎస్ఓ, వ్యవసాయ అధికారి, కనగల్ తహసిల్దార్ పద్మ తదితరులు ఉన్నారు.



# ఉత్తమ ఫలితాల సాధనకు ప్రిన్సిపల్స్ కృషి చేయాలి..

**జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్**

**జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ తో సమావేశం..**

**ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మంచి ఫలితాలు వచ్చేలా చూడాలి..**

**రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తుంది..**

**నల్గొండ ఏప్రిల్ 16**

(ప్రజా జ్యోతి ప్రతినిధి)
ప్రభుత్వ జూనియర్ కళాశాలల ద్వారా ఉత్తమ ఫలితాల సాధనకు ప్రిన్సిపల్స్ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ ఆదేశించారు. గురువారంఆయన ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాల పై విశ్లేషణ తో పాటు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేపట్టిన పనుల పురోగతి పై జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ తో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాలలో కొన్ని ప్రభుత్వ కళాశాలల్లో ఫలితాలు బాగున్నాయని, మరికొన్ని కళాశాలల్లో తక్కువగా ఉన్నాయని ,అలా కాకుండా జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మంచి ఫలితాలు వచ్చేలా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నదని, అందులో భాగంగానే వచ్చేవిద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు సైతం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయనున్న దృష్ట్యా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో వచ్చే విద్యా సంవత్సరానికి ఎక్కువ మొత్తంలో ప్రవేశాలు జరిగేలా చూడాలన్నారు. ఈ సంవత్సరం ఫలితాలు తక్కువగా వచ్చిన కళాశాలల్లో ప్రత్యేకించి ఫెయిల్ అయిన విద్యార్థులపై విశ్లేషణ నిర్వహించి ఈనెల 17 నుండే రెమిడీయల్ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. సబ్జెక్టులు తప్పిపోయిన విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలకు హాజరయ్యేందుకు తక్షణమే ఫీజు చెల్లించేలా తల్లిదండ్రులకు సమాచారం అందించాలని, ఈ విషయమై ఈ నెల 17న విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలని చెప్పారు.జిల్లాలో పదవ తరగతి తో ఏ విద్యార్థి ఆగిపోకుండా ఇంటర్లో ప్రవేశం పొందేలా అందరూ పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎక్కడైనా విద్యార్థులు ఫెయిల్ అయినచోట అందుకు గల కారణాలను విశ్లేషించాలని, వారు తిరిగి సప్లమెంటరీ ద్వారా పాస్ అయ్యేందుకు అవసరమైన మెటీరియల్ అందించాలని, పరీక్షల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ఇందుకు షెడ్యూల్ ను రూపొందించాలని, ఏ సబ్జెక్టులో ఎక్కువమంది ఫెయిలయ్యారో గుర్తించి సబ్జెక్టుల వారిగా సంబంధిత లెక్చరర్స్ తో తరగతులు నిర్వహించేలా కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని ఆదేశించారు. ప్రిన్సిపల్స్ తో పాటు, లెక్చరర్ లందరూ ఇంటర్మీడియట్ పరీక్షలను సీరియస్ గా తీసుకోవాలని, బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, అన్ని కళాశాలల్లో రెమిడీయల్ తరగతులు నిర్వహించాలని, తరగతుల వారిగా , సబ్జెక్టు వారి గా విశ్లేషణ చేయాలని , తప్పనిసరిగా పాస్ అవుతామనే భరోసాను విద్యార్థులలో కల్పించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎఫ్ ఆర్ ఎస్ ను ఆక్టివేట్ చేయాలని, వచ్చే విద్యా సంవత్సరం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు చేరే విధంగా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని, పదవ తరగతి చదివిన విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, ప్రత్యేకించి కళాశాల వారిగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి ప్రచారం నిర్వహించాలని చెప్పారు. ఆయా కళాశాలల్లో చేపట్టిన పనులు, వాటి నిర్వహణ, శానిటేషన్, డ్రింకింగ్ వాటర్, ఫర్నిచర్ తదితర పనులపై ఆయన కళాశాల వారీగా సమీక్ష నిర్వహించారు. పనులు పూర్తయిన చోట యుటిలైజేషన్ సర్టిఫికెట్లను తక్షణమే ఇవ్వాలని, తాగునీరు ,శానిటేషన్, ఫర్నిచర్ తదితర పనులన్నీ 15 రోజుల్లో పూర్తి అయ్యేలా చూడాలని, మధ్యాహ్న భోజనం వండేందుకు ముందే కిచెన్ చూసుకోవాలని ఆదేశించారు. కాగా ఈ సంవత్సరం విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాలలో నల్గొండ జిల్లా ఇంటర్ మొదటి సంవత్సరం 62.81 శాతం సాధించి రాష్ట్రంలో 14వ స్థానంలో నిలువగా, రెండవ సంవత్సరం ఫలితాలలో 73.69 శాతాన్ని సాధించి 12వ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా నల్గొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో 1000 మార్కులకు గాను, 974 మార్కులు సాధించిన ఎన్. రిషితను ,అలాగే ఇంటర్ మొదటి సంవత్సరంలో 500 మార్కులకు గాను 481 మార్కులు సాధించిన ఎస్. చందనను,438 మార్కులు సాధించిన తుబా ఫర్వీన్ లను జిల్లా కలెక్టర్ శాలువా, పూల బొకేతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి ఉన్నారు.





